## లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తిచేయించాలని మంత్రికి వినతి



మంత్రితో జక్రాన్‌పల్లి మండల నాయకులు

జక్రాన్‌పల్లి, జనవరి 17 : మునిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేయించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కాంగ్రెస్ మండల నాయకులు బుధవారం కలిసి విన్నవించారు. నందిపేట్ మండలంలోని ఆంధ్రానగర్‌కు వచ్చిన ఆయనను.. మండల నాయకులు కలిసి పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. జక్రాన్‌పల్లికి 132 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ అనంతరెడ్డి, క్యాతం రాజారెడ్డి, పోగుల భాస్కర్, టంకశాల నరేశ్ తదితరులు ఉన్నారు.

## వాలీబాల్ పోటీలు ప్రారంభం

మోపాల్ (ఖలీల్‌వాడి), జనవరి 17 : మండలంలోని మంచిప్ప గ్రామంలో జై భారత్ యూత్ అధ్యక్షుడు నాయుడు సాయిరాం ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్ పోటీలను బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ ఎస్సై మల్లేశ్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, స్వామి వివేకానంద బాటలో నడుస్తూ భవిష్యత్తును ఉజ్వలంగా మలుచుకోవాలని సూచించారు. రెండు రోజులపాటు వివిధ పోటీలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధార్థ, మాజీ ఎంపీటీసీ వెంకట్రామ్‌నాయక్, వీడీసీ అధ్యక్షుడు గోవూర్ నరేశ్‌రెడ్డి, దేవేందర్, గంగప్రసాద్, మంచిప్ప, సేవాలాల్ తండా, బాడ్సి, ముదక్‌పల్లి గ్రామాల యువకులు పాల్గొన్నారు.

## చందూర్‌లో గ్రామసభ

చందూర్, జనవరి 17 : మండలకేంద్రంలో గ్రామసభను బుధవారం నిర్వహించారు. మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సభలో పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలు, ఆదాయ వ్యయాలపై చర్చించారు. 2024–2025 సంవత్సర యాక్షన్ ప్లాన్‌పై గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ లావణ్యా రాంరెడ్డి, ఎంపీడీవో నీలావతి, సర్పంచ్ సాయారెడ్డి, ఉపసర్పంచ్ శేఖర్, సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో రక్తదాన శిబిరం

ధర్పల్లి, జనవరి 17 : డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్‌లో పవర్ పబ్లిక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ.. యువత రక్తదాన ప్రాముఖ్యతను తెలుసుకొని, రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. సుమారు 100 మందికి పైగా యువకులు రక్తదానం చేశారని యూత్ అధ్యక్షుడు విజయ్ తెలిపారు. కార్యక్రమంలో యూత్ కార్యదర్శి సుమన్, ఉపాధ్యక్షుడు నర్సాగౌడ్, క్యాషియర్ గంగాధర్, కార్యదర్శి ప్రశాంత్, సభ్యులు అజయ్, సాగర్, నడ్పి గంగారాం, రెడ్‌క్రాస్ సొసైటీ క్యాషియర్ రవీందర్ పాల్గొన్నారు.

# వరుసగా ఏటీఎంలు ధ్వంసం.. ఒకరి అరెస్టు



వివరాలను వెల్లడిస్తున్న సీసీఎస్, నిజామాబాద్ ఇన్‌చార్జి ఏసీపీ విజయసారథి, నగర సీఐ నరహరి

- నెల రోజుల వ్యవధిలో రెండుసార్లు ..
- సీసీ పుటేజీ ఆధారంగా నిందితుడి అరెస్టు

వినాయక్‌నగర్, జనవరి 17 : నిజామాబాద్ నగరానికి చెందిన ఓ యువకుడు మద్యానికి బానిసగా మారి, డబ్బుల కోసం ఏటీఎంలను ధ్వంసం చేస్తున్నాడు. నెలవ్యవధిలో రెండుసార్లు ఏటీఎంలను ధ్వంసం చేసిన నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ఏసీపీ కార్యాలయంలో సీసీఎస్, నిజామాబాద్ ఇన్‌చార్జి ఏసీపీ విజయసారథి, నగర సీఐ నరహరి బుధవారం ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నగరంలోని మిర్చికాంపౌండ్‌కు చెందిన యువకుడు పడమటి రమేశ్ కూలీ పనిచేస్తాడని తెలిపారు. మద్యానికి బానిసగా మారి, డబ్బుల కోసం డిసెంబర్ 18న రాత్రి అర్సపల్లి వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను ధ్వంసం చేసి, నగదు దొంగిలించడానికి యత్నించాడని వెల్లడించారు. అదే సమయంలో ఏటీఎం సెంటర్‌లోని అలారం మోగడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిపారు. ఈనెల 16న గోశాల రోడ్డులో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం మిషన్‌ను రాడ్‌తో ధ్వంసం చేశాడు. అలారం మోగిన వెంటనే పరారయ్యాడని, ఆయా ఏటీఎంల వద్ద ఉన్న సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా నిందితుడిని బుధవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఈ కేసును ఛేదించిన నగర సీఐ నరహరి, వన్‌టౌన్ ఎస్సై–2 విష్ణుప్రకాశ్, ఏఎస్సై షకీల్, సిబ్బంది గంగారాం, మధును ఇన్‌చార్జి ఏసీపీ అభినందించారు.

**బైక్ చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు..**

జల్సాలకు అలవాటు పడి బైకులను చోరీ చేస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను సీసీఎస్, నిజామాబాద్ ఇన్‌చార్జి ఏసీపీ విజయసారథి వెల్లడించారు. జిల్లాకేంద్రంలోని చంద్రానగర్‌కు చెందిన న్యాలకంటి శేఖర్ (ల్యాబ్ టెక్నీషియన్), సీతారాంనగర్ కాలనీకి చెందిన అక్సోర్ సతీశ్ (కార్పెంటర్) కలిసి బైక్‌లు చోరీలు చేసినట్లు వెల్లడించారు. నిజామాబాద్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలో రెండు బైకులు, ఆర్మూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు బైక్‌లను చోరీచేసినట్లు తెలిపారు. చోరీ చేసిన బైక్‌లను విక్రయించేందుకు వెళ్తూ.. అనుమానాస్పదంగా కనిపించడంతో నగర సీఐ నరహరి ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్సై–2 విష్ణుప్రకాశ్, సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు వివరించారు. నిందితుల నుంచి నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకొని.. కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

## మత సామరస్యం చాటిన ముస్లింలు

- అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా అన్నదానానికి విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న ముస్లింలు

సిరికొండ, జనవరి 17 : ఈనెల 22న అయోధ్య రామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం సందర్భంగా మండలంలోని లొంక రామాయలంలో ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించనున్నారు. ఆలయంలో అన్నదానం కోసం సిరికొండ గ్రామానికి చెందిన ముస్లింలు రూ.5,100 విరాళం అందజేశారు. కులమతాలకు అతీతంగా విరాళం అందజేయడం సంతోషంగా ఉందని లొంక రామాలయ కమిటీ సభ్యులు తెలిపారు. కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు చావూస్, ఉపాధ్యక్షులు సల్లావుద్దీన్, జావిద్, సలీం, మతీన్, మోసిన్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలల సంఘం ఉమ్మడి జిల్లా కార్యవర్గం ఎన్నిక

ఖలీల్‌వాడి, జనవరి 17 : ఉమ్మడి జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల సంఘం ఎన్నికలు నిజామాబాద్ నగరంలో బుధవారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా మధుసూదన్‌జోషి (వెక్టార్ జూనియర్ కళాశాల–నిజామాబాద్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా హన్మంత్ రావు (శ్రీఆర్యభట్ట జూనియర్ కళాశాల –కామారెడ్డి), కోశాధికారిగా సంగం సంతోష్ (శ్రీసాయి జూనియర్ కళాశాల –నందిపేట్), ఉపాధ్యక్షుడిగా మైసయ్య (ఠాకూర్ జూనియర్ కళాశాల –బాన్సువాడ), సంయుక్త కార్యదర్శిగా అరుణ్‌కుమార్ (ఎస్‌పీఆర్ జూనియర్ కళాశాల–డిచ్‌పల్లి), రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సూర్యప్రకాశ్ (ఉషోదయ కళాశాల– బోధన్), బాలాజీరావు (సాందీపని కళాశాల–కామారెడ్డి) సంఘ గౌరవ అధ్యక్షుడిగా సీహెచ్.రజనీకాంత్ (కాకతీయ కళాశాల– నిజామాబాద్), ముఖ్య సలహాదారులుగా ముజీబ్‌అలీ (క్రీసెంట్ కళాశాల–నిజామాబాద్) ఎన్నికయ్యారు. ఎన్నికలకు రాష్ట్ర అధ్యక్షుడు హరిప్రసాద్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వరదారెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి గౌరు తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కార్యక్రమంలో పాల్గొన్న 2022–03 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు

రుద్రూరు, జనవరి 17 : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2002–03 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు బుధవారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని శశిరేఖ గార్డెన్ ఇందుకు వేదికైంది. పాఠశాల రోజులను గుర్తుచేసుకొని, ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ వివరాలను ఒకరినొకరు తెలుసుకున్నారు.

## బాధితుడికి స్నేహితుల ఆర్థిక సాయం



బాధితుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

ధర్పల్లి, జనవరి 17 : ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన పందిన గోవర్ధన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామానికి చెందిన స్నేహితులు, ముదిరాజ్ కులస్తులు, గల్ఫ్‌లో ఉంటున్న స్నేహితులు బుధవారం అతడి ఇంటింటికి వెళ్లి ఆర్థిక సాయం అందజేశారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొంది, ఇంటికి రావడంతో అతడిని పరామర్శించి.. రూ. 67,740 ఆర్థిక సాయం అందజేశారు.

## మేడ్‌పల్లి తండాలో వైద్యశిబిరం



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో సుదర్శనం

చందూర్, జనవరి 17 : మండలంలోని మేడ్‌పల్లిలో ప్రభుత్వ వైద్యులు బుధవారం వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో చాలా మంది జ్వరం బారిన పడడంతో సర్పంచ్ లకావత్ రవి ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. డీఎంహెచ్‌వో సుదర్శనం ఆధ్వర్యంలో డాక్టర్లు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో డీఎంహెచ్‌వో పర్యటించారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ బారిన పడకుండా పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో మోస్రా మెడికల్ ఆఫీసర్ విజయ్ కుమార్, వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోస్రా శివారులో చిరుత సంచారం

- అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారుల సూచన

మోస్రా (చందూర్), జనవరి 17 : మోస్రా మండలకేంద్రంలో చిరుత సంచరిస్తున్నదని, స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచిస్తున్నారు. పులి సంచరిస్తున్నట్లు గ్రామంలో దండోరా వేయించారు. పశువుల కాపరులు సైతం తమకు ఫిర్యాదు చేశారని, చిరుత ఆనవాళ్లను గుర్తిస్తున్నామని అటవీ శాఖ అధికారి ప్రభాకర్ తెలిపారు. ఒంటరిగా బయటికి వెళ్లవద్దని, సాయంత్రంలోగా ఇండ్లకు చేరుకోవాలని అటవీ రెంజ్ ఆఫీసర్ పద్మారావు సూచించారు.

## మట్కా ఆడుతున్న యువకుడి అరెస్టు

వినాయకనగర్, జనవరి 17 : నగరంలోని మూడోటౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలో మట్కా ఆడుతున్న ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. నాందేవ్‌వాడకు చెందిన అచ్గాయ్ రోహిత్ మట్కా ఆడుతుండగా పట్టుకొని.. మట్కాచిట్టీలు, 2,300 నగదును స్వాధీనం చేసుకొని, కేసు నమోదుచేసినట్లు తెలిపారు. మట్కా ఆడితే డయల్ 100 లేదా త్రీటౌన్ ఎస్సై–8712659839కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

ధర్పల్లి, జనవరి 17 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ప్రిన్సిపాల్ రజీయొద్దీన్ అస్లాం బుధవారం ఆవిష్కరించారు. లెక్చరర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మామిడి విఠల్, సాంకేతిక కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు హరిత, ప్రసన్నజ్యోతి, జయలక్ష్మి, అరుణ, మహేశ్, మహిపాల్, గంగాప్రసాద్, అశోక్ పాల్గొన్నారు.

## చక్రేశ్వరాలయ హుండీ ఆదాయం రూ. లక్షా 35వేలు

బోధన్, జనవరి 17: పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివమందిరంలోని హుండీ కానుకలను దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కమల, ఈవో శ్రీరాం రవీందర్‌గుప్తా సమక్షంలో బుధవారం లెక్కించారు. కార్తిక మాసం సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఆలయానికి రూ.లక్షా 35వేల 235 ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బీర్కూర్ శంకర్ తెలిపారు.

## నేడు బోధన్ ఎమ్మెల్యే పర్యటన

బోధన్, జనవరి 17: సాలూరా మండలంలో నేడు (గురువారం) బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పర్యటించనున్నట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఖాజాపూర్ అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాజాపూర్‌లో ఉదయం 9 నుంచి పర్యటన ప్రారంభించి హున్సా, సాలూరా క్యాంప్, జాడీ, సాలూరా, కల్దుర్కి, చిన్న మావంది, పెగడాపల్లి గ్రామాల్లో పర్యటించి స్థానిక సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకుంటారని పేర్కొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: ZAHEERABAD**
**O.S.No. 251 OF 2020**
**BETWEEN:**
Rukkamma ...Plaintiff
**AND**
Smt. Parvathamma @ Parvathi and Others ... Defendant No.6
**PUBLIC NOTICE**
As per the order of the Hon'ble Junior Civil Judge Court at Zaheerabad vide in I.A.No. 2014 of 2023 in O.S.No. 251 of 2020. the following person is a parties as Defendant No.6
Smt. Bhagyavathi W/o. Raji Reddy, aged about 36 years, Occ: House hold R/o. Kusnoor Village Raikode Mandal Sangareddy Dist. **(Defendant No.6)** publishing the news for intimation for her appearance in the above suit on 22-01-2024 by 10.30 A.M. Before the Hon'ble Junior Civil Judge court at Zaheerabad. Through her counsel or in person in the said date. If fails to appear before this Hon'ble court on the said date it is deemed to be set-ex-party.
**// BY THE ORDER //**
**Sd/- G.Srinivas Reddy**
Advocate
Zaheerabad



**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: ZAHEERABAD**
**O.S.No. 251 OF 2020**
**BETWEEN:**
Rukkamma ...Plaintiff
**AND**
Smt. Parvathamma @ Parvathi and Others ... Defendant No.3
**PUBLIC NOTICE**
As per the order of the Hon'ble Junior Civil Judge Court at Zaheerabad vide in I.A.No. 2014 of 2023 in O.S.No. 251 of 2020. the following person is parties as Defendant No.3
Sri. Bharth Reddy S/o. Venkat Reddy, aged about 46 Years, Occ: Private Work R/o. H.No. 10-14-1-18 Road No.6 Seetharam Nagar Colony Nizamabad Town and District. **(Defendant No.3)** publishing the news for intimation for his appearance in the above suit on 22-01-2024 by 10.30 A.M. Before the Hon'ble Junior Civil Judge court at Zaheerabad. Through his counsel or in person in the said date. If fails to appear before this Hon'ble court on the said date it is deemed to be set-ex-party.
**// BY THE ORDER //**
**Sd/- G.Srinivas Reddy**
Advocate
Zaheerabad




ఎత్తిపోతలను ప్రారంభించిన అనంతరం నీటిని పరిశీలిస్తున్న నాయకులు, రైతులు

## సాలూరా ఎత్తిపోతలు పునఃప్రారంభం

బోధన్ రూరల్, జనవరి 17: సాలూరా మండల శివారులోని మంజీరా నదిపై నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని సొసైటీ చైర్మన్ అల్లే జనార్దన్ స్థానిక రైతులతో కలిసి బుధవారం పునఃప్రారంభించారు. నాలుగు నెలల క్రితం గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి తీగలు, అయిల్ చోరీ చేయడంతో ఎత్తిపోతలు నిలిచిపోయాయి. ఈ విషయాన్ని స్థానిక రైతులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేశారు. మరమ్మతుల అనంతరం మంగళవారం ట్రయల్ రన్ నిర్వహించారు. ఎత్తిపోతల పునఃప్రారంభానికి సహకరించిన సుదర్శన్‌రెడ్డికి రైతులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రైతులు అల్లే రమేశ్ బుయ్యాన్ సురేశ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో దొంగల బీభత్సం మూడిండ్లలో చోరీ

ఆర్మూర్‌టౌన్, జనవరి 17: పట్టణంలోని వేర్వేరుచోట్ల తాళం వేసిన మూడిండ్లలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. వెంకటేశ్వర కాలనీకి చెందిన ధర్పల్లి శ్రీధర్‌తోపాటు పెర్కిట్ తిరుమల కాలనీలో బొండ్ల ప్రవీణ్, అదే ఇంటిపై అద్దెకు ఉంటున్న శ్రీకాంత్ నివాసాల్లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ఇండ్లకు తాళాలు ఉండడంతో గమనించి దొంగలు చోరికి పాల్పడ్డారు. శ్రీధర్ ఇంటినుంచి రెండు తులాల బంగారం, రూ.2.50 లక్షల నగదు, విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను ఎత్తుకెళ్లారు. ప్రవీణ్ ఇంట్లో 14 తులాల బంగారం, 9వేల నగదు, శ్రీకాంత్ ఇంట్లో 5తులాల వెండిని ఎత్తుకెళ్లారని బాధితులు చెప్పారు. ఘటనా స్థలాలను క్లూస్ టీంతో పరిశీలించి ఆధారాలను సేకరించామని ఎస్‌హెచ్‌వో సురేశ్‌బాబు తెలిపారు.

## మార్చి 3 నుంచి జాతీయ మహాసభలు

బోధన్ రూరల్, జనవరి 17: ఖమ్మంలో మార్చి 3 నుంచి 5 వ తేదీవరకు కమ్యూనిస్టు పార్టీల ఐక్యత జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు తెలిపారు. సాలూరా మండలం ఖాజాపూర్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మహాసభలకు అన్నివర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మల్లేశ్, గంగారాం, శంకర్, సంతోష్, కేశవరావు, మారుతీరావు, బీమ్‌రావు పాల్గొన్నారు.

## నందికేశ్వరుడి ఆలయ విశిష్టతపై ప్రచారం చేయాలి



నందికేశ్వర ఆలయ కమిటీ ప్రతినిధులతో మంగి రాములు మహరాజ్

నందిపేట్, జనవరి 17: మండల కేంద్రంలోని నందికేశ్వరాలయంలోని నందీశ్వరుడి విశిష్టత అందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగి రాములు మహరాజ్ సూచించారు. నందికేశ్వర ఆలయంలో బుధవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయంలోని నంది విగ్రహం ఏటా పెరుగుతున్నదని భక్తులు విశ్వసిస్తారని, దీనిపై డాక్యుమెంటరీ రూపొందించిన ఆలయ కమిటీని అభినందించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మచ్చర్ల సాగర్, సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో ఎంపీ అర్వింద్

మాక్లూర్, జనవరి 17: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ అర్వింద్ సూచించారు. మండలంలోని అమ్రాద్ తండాలో బుధవారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆవాస్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా, పోషణ్ అభియాన్, ఆయుష్మాన్ భారత్, గరీబ్ కల్యాణ్ యోజన తదితర పథకాలతోపాటు ముద్రా రుణాల గురించి స్థానికులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కిషన్‌లాల్‌నాయక్, తహసీల్దార్ షబ్బీర్, డీటీ పద్మాలత, ఏవో పద్మ, ఏపీఎం అనిల్‌కుమార్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




అమ్రాద్ తండాలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

## జేసీబీ, టిప్పర్లకు రూ.30 వేల జరిమానా

నవీపేట, జనవరి 17: మండల కేంద్రంలోని లింగం గుట్ట నుంచి మొరం తరలించిన కేసులో జేసీబీ, టిప్పర్లకు రూ.30 వేల జరిమానా విధించినట్లు తహసీల్దార్ ధన్వాల్ తెలిపారు. ఈ నెల 11న కొందరు అనుమతి లేకుండా మొరం తవ్వుతుండగా వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

**ఇసుక ట్రాక్టర్ సీజ్ ..**

రెంజల్, జనవరి 17 : మండల కేంద్రం నుంచి వీరన్నగుట్ట వైపు అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నామని ఎస్సై ఉదయ్‌కుమార్ బుధవారం తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు.

## గ్రామ సభలు ప్రారంభం

రెంజల్, జనవరి 17: మండలంలోని అన్ని పంచాయతీల్లో సర్పంచుల అధ్యక్షతన బుధవారం నుంచి గ్రామసభలు ప్రారంభమైనట్లు ఎంపీవో గౌసుద్దీన్ తెలిపారు. పంచాయతీల అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించేందుకు ఈ నెల 27వరకు గ్రామసభలు కొనసాగుతాయని చెప్పారు.

## డాటా ఎంట్రీ వెరిఫికేషన్

మోర్తాడ్, జనవరి 17: మండలపరిధిలో మొత్తం 11,371 ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదుచేశారు. దరఖాస్తులకు స్థానిక పంచాయతీ కార్యదర్శిని బాధ్యుడిగా చేసి తప్పులు దొర్లకుండా మరోసారి వెరిఫై చేస్తున్నామని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## దరఖాస్తుల ఆహ్వానం

రెంజల్, జనవరి 17: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ బలరాం బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. 6వ తరగతిలో వంద సీట్లు, 7 నుంచి 10 వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం అసక్తి ఉన్నవారు ఫిబ్రవరి 22లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఫెర్టిలైజర్ షాపుల తనిఖీ

భీమ్‌గల్, జనవరి 17 : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఫెర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సాయికృష్ణ బుధవారం తనిఖీ చేశారు. దుకాణాల్లో స్టాక్, రికార్డులను పరిశీలించామని ఏవో తెలిపారు. ఆయన వెంట ఏఈవో లక్‌పతి ఉన్నారు.

## ఓటరు క్యాంపెయినింగ్‌పై అవగాహన

కమ్మర్‌పల్లి, జనవరి 17 : మండలంలోని బీఎల్వోలకు ఓటరు క్యాంపెయినింగ్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ.. ఈ నెల 21, 22వ తేదీల్లో అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్పులు, చేర్పులతోపాటు 18 ఏండ్లు నిండిన వారి నుంచి ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు.



క్రీడాకారులతో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

ఆర్మూర్‌టౌన్, జనవరి17: పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్–14 సాఫ్ట్‌బాల్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చాలని ఎమ్మెల్యే సూచించారు. బడుల్లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించి నాణ్యమైన విద్య అందేలా చూస్తానన్నారు.

## బాల కార్మికుల గుర్తింపునకు స్పెషల్ డ్రైవ్

ఆర్మూర్‌టౌన్, జనవరి17: పట్టణంలో బాల కార్మికులను గుర్తించేందుకు అధికారులు బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో పర్యటించి బడి మానేసి పనులు చేస్తున్న బాలలను గుర్తించారు. వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను పాఠశాలకు పంపించాలని సూచించారు. పిల్లలను పనిలో పెట్టుకుంటే యజమానులపై కేసులు నమోదు చేస్తామని చైల్డ్ వెల్ఫేర్ అధికారులు హెచ్చరించారు.

## కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా..

శక్కర్‌నగర్, జనవరి 17: బోధన్, మెదక్, మెట్‌పల్లి ప్రాంతాల్లోని ఎన్డీఎస్ఎల్ కార్మికుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని బోధన్ షుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సభ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 19న హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో నిర్వహించనున్న ప్రజావాణి ద్వారా సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని పేర్కొన్నారు. ఆయా యూనిట్ల కార్మికులతో మాట్లాడి, వారి సమ్మతితోనే సీఎంను కలువనున్నట్లు పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలకు చెందిన కార్మికులు ఈనెల 19న ప్రగతిభవన్‌కు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-AII

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.